# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# సముద్రములో రేగిన తుఫానును యేసు నిమ్మళపరచుట



వ్రాసిన వారు: Edward Hughes
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
వివరించిన వారు: Janie Forest
దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

కథ 48 నుండ 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

**తెలుగు** Telugu



యేసు మరియు ఆయన శిష్యులు ఒక పడవలో ప్రయాణించుచుండగా అకస్మాత్తుగా సముద్రములో తుఫాను రేగింది. అలలు బలముగా పడవను కొట్టినందున అది మునిగిపోసాగింది.

1

అలల నీటితో నింపబడిన పడవను చూచి శిష్యులు భయపడి కేకలు వేశారు. యేసు పడవ క్రింది భాగంలో నిద్రించుచుండగా వారు భయంతో ప్రభువా, నశించిపోవుచున్నాము, మమ్ములను రక్షించుమని చెప్పి ఆయనను లేపారు.



2

"అల్ప విశ్వాసులారా, మీరెందుకు భయపడుతున్నారని" యేసు వారిని గద్దించాడు.




అప్పుడు ఆయన ఆజ్ఞ యియ్యగా గాలియు సముద్రమును మిక్కిలి నిమ్మళముగా అయ్యాయి. ఆయన రేగుచున్న అలలను తుఫానును గద్దింపగా అవి లోబడ్డాయి.




గాలియు, సముద్రమును మిక్కిలి నిమ్మళముగా అయ్యాయి.
అందుకు శిష్యులు ఆశ్చర్యపడి- ఈయన ఎట్టివాడో; ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొన్నారు.




కొన్నిదినముల తరువాత యేసు ప్రజలకు బోధించుచుండగా అయిదువేలమంది ఆయనను వెంబడించారు.




దేవుని శక్తి చేత ఆయన ఒక చిన్నపిల్లవాని దగ్గర ఉన్న అయిదు రొట్టెలు, రెండు చేపలతో అయిదు వేలమందికి ఆహారాన్ని పెట్టాడు. సాయంత్రమైనప్పుడు యేసు వారందరిని పంపించి వేశాడు.




తనకంటె ముందుగా అద్దరిని దాటవలెనని శిష్యులను దోనె ఎక్కించి పంపివేశాడు.





ఆయన అందరిని
పంపివేసిన తరువాత
కొండమీదకు పోయి
ప్రార్థించుచూ
ఒంటరిగా గడిపాడు.

9




10




11



ఇంచుమించు ఉదయం
మూడు నుండి ఆరు గంటల
లోపల సమయంలో ఒక
పెద్ద రూపము
సముద్రములో నీటిమీద
నడుచుకుంటూ తమ
యొద్దకు రావడం చూసి
అది భూతమనుకొని
భయంతో కేకలు వేశారు.

12



అప్పుడు యేసు నీటిపై
నడుచుకుంటూ వారి
యొద్దకు వచ్చాడు.

13

యేసు
వారితో–"ధైర్యము
తెచ్చుకొనుడి; నేనే,
భయపడకుడని"
చెప్పాడు.



14

అప్పుడు పేతురు యేసుతో- ప్రభువా, నీవే అయితే నీళ్లమీద నడిచి నీయొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని అడిగాడు. యేసు రమ్మనగానే పేతురు దోనె దిగి నీళ్లమీద నడిచాడు.



15



కాని గాలిని చూచి భయపడి మునిగిపోసాగాడు. అప్పుడు అతడు కేకలు వేసి "ప్రభువా, నన్ను రక్షించుమని" వేడుకొన్నాడు.

16



వెంటనే యేసు చెయ్యి చాపి పేతురును పట్టుకొని-అల్పవిశ్వాసీ, ఎందుకు సందేహించితివని అతనిని అడిగాడు. వారు దోనె ఎక్కినప్పుడు గాలి అణిగింది.

17



అంతట దోనెలో ఉన్నవారందరు వచ్చి- "నీవు నిజముగా దేవుని కుమారుడవని" చెప్పి ఆయనకు మ్రొక్కారు.

18

సముద్రములో రేగిన తుఫానును యేసు నిమ్మళపరచుట

ఈ కథను మనము బైబిలులో

మత్తయి **8**, మత్తయి **14**, మార్కు **4**,
లూకా **8** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!